వారికి ఆర్థిక సహాయం ఇచ్చిననాడు, వారికి వర్తక వ్యాపారసౌకర్యాలు కలిగించిన నాడు, వారు చిన్నచిన్న చేతిపనులు చేసుకొని జీవించడానికి వీలుగా ఉంటుంది. అంతేగాని, ఏదో బడ్జెట్‌లో వీరికి గాను కొంత మొత్తం చూపించి నంత మాత్రాన ఏమీ జరగదు. ఈ బడ్జెట్ పుస్తకాలు చూచుకొని సంతోష పడవలసిందేగాని మరేమీ ప్రయోజనంలేదు. వారిని ఆర్థికంగా బాగుపరచ డానికి, వారిని దినదినాభివృద్ధిలోకి తీసుకు రావడానికి సక్రమమైన మార్గం అవలంబించాలి. ఆర్థికంగా వారు ముందుకు వచ్చిననాడే సాంఘికంగా ముందుకు వస్తారు; సాంఘికంగా వచ్చిననాడే రాజకీయంగాకూడ ముందుకు వస్తారు. కనుక తప్పకుండా ఇటువంటి ఏర్పాటు చేస్తారని ఆశిస్తూ సెలవు తీసు కుంటున్నాను.

శ్రీమతి ఆరుట్ల కమలాదేవి (ఆలేరు): అధ్యక్షా! రెండు రోజులనుంచి Social welfare demand పైన discussion జరుగుతూఉంది. దీంట్లో women welfare కూడా ఉన్నది. కాని నిన్నటినుంచి మాట్లాడిన గౌరవ సభ్యులు అందరుకూడా ఈ Social welfare అంటే ఇందులో అందరు హరి జనులు, మగవాళ్ళే ఉండినట్లుగా వారికి సంబంధించినట్లుగానే మాట్లాడడం జరిగింది. Social welfare అంటే, ఒకటో రెండో hostels పెట్టి రెండు మగపిల్లల schools పెట్టినంతమాత్రాన, వీరి ఆర్థికదుస్థితి పోవడానికిగాని, వీళ్ళు పై అంతస్థుకు రావడంగాని జరగదు. ఇప్పుడు మినిస్టరుగారు ఉపన్యాసము ఇచ్చినదాంట్లో, ఆ పది పేజీలలో Aftercare-homes అనేవి city లో తెరవడం అనేది ఉన్నది. దాంట్లో మగవాళ్ళు, ఆడవాళ్ళుకూడ ఉన్నారు. అది తప్ప మిగతా కార్మికులు, women welfare గురించి ఏమి జరుగుతున్నది చెప్పలేదు. వారు గ్రామాలలో చేస్తున్న పనులు ఏమిటి. హరిజనస్త్రీలు కానివ్వండి, ఇతర backward class స్త్రీలు కానివ్వండి, వారిని ఆర్థికంగా బాగుచేసి కాస్త పైకి తీసుకురావాలంటే, ఒకభూమి ఇచ్చినంతమాత్రాన పైకి తీసుకురాలేరు. ఆర్థి కంగా వారు బాగుపడరు. ఆ భూములుకూడ ఎప్పుడు ఇస్తారో దేవుడు ఎరు గును. ఈ గ్రామీణ ప్రజానీకంలో స్త్రీలుఉన్నారు, backward and scheduled classes వారు ఉన్నారు. అక్కడ ఉన్నటువంటి స్త్రీలకు సంవత్సరం పొడుగునా మూడుమాసాలు మాత్రమే పని ఉంటుంది. తక్కిన తొమ్మిది మాసాలు ఊరికే ఇళ్ళలో కూర్చోవలసి యుంటుంది. వాళ్ళకు శక్తి ఉన్నది. పని చేయ గలుగుతారు, కాని వారికి పని కల్పించలేక పోతున్నారు. Backward classes కానివ్వండి, scheduled classes కానివ్వండి, వాళ్ల కుటుంబాలలో మగవాళ్ళు ఒక్కళ్ళే పనిచేసినంత మాత్రాన వాళ్ళు ఆర్థికంగా పైకి రాలేరు,



ఆర్థికంగా పైకి రానప్పుడు, ఈ అంటరానితనంపోవాలి అన్నాగాని, పై level తో కలవాలన్నా గాని, సాధ్యం కాకుండా పోతుంది. గ్రామాలలో స్త్రీలకు సంవత్సరంలో మూడు నెలలు మాత్రమే పని ఉంటుంది, మిగతా కాలమంతా ఊరికే కూర్చొంటారు. అటువంటి స్త్రీలకొరకు కనీసం రెండవ plan లో నైనా, మూడవ plan లో నైనా ఏమీ చేయడంలేదు. సిటీలో నాలుగు After care Homes పెట్టి, నాలుగు Beggar Homes పెట్టినంతమాత్రాన స్త్రీల సమస్య పరిష్కారం అవుతుందని అనుకోవడం పొరబాటు. గ్రామప్రజానీకం ఉన్నారు. వాళ్ళకొరకు co-operative societies పెట్టాలి. వాళ్ళు, తట్టలు అల్లడం, బుట్టలు అల్లడం, అగ్గిపెట్టలు పని అటువంటి పనులు వాళ్ళకు కల్పించవచ్చు. వాళ్ళు ఆ పనులు చేసుకొని జీవనాధారము కల్పించుకొంటారు. అదేవిధంగా భువనగిరి ప్రాంతము మొదలైన ప్రాంతములలో తంగెడుచెక్క ఉంటుంది. ఆ తంగెడు చెక్కను ప్రభుత్వము హర్రాజ్ చేసి, ఒక Agent ను ఏర్పాటు చేస్తారు. వాళ్ళకు వీళ్ళు supply చేయాలి. చాల చెక్క వారు తీసుకొంటారు. మా జిల్లా మొత్తంలో ఈ తంగెడుచెక్క co-operative societies ఏర్పాటు చేసే వీలున్నది. ఆ విధంగా చేసినట్లయితే వాళ్ళ కష్టానికి కొంత ఫలితము కలుగుతుంది. ఆ విధంగా చేసినప్పుడు, మనము వారిని కొంతవరకు ఆర్థికంగా ముందుకు తీసుకురా గలుగుతాము. అదేవిధంగా backward classes కు హరిజనులకు hostels పెట్టామంటున్నారు. దాంట్లో 15 రూపాయలు ఇచ్చేది 20 రూపాయలు ఇవ్వబోతామని అంటున్నారు. తాలూకా centres లో కొన్ని hostels ఉన్నాయి. వాటిల్లో చాలా తక్కువ accommodation ఉంటుంది. దానిని ఎక్కువ చేసేదానికి ప్రయత్నం చేయాలి. దానితోపాటు ఈ hostels లో గాని, schools లో గాని, scholarships ఇస్తున్నారు. కాని, ఊరికి నలుగురో ముగ్గురో మగపిల్లలను పంపించ గలుగుతారు. ఆడపిల్లలను పంపించడం లేదు. కనుక, ప్రతి తాలూకా centre లోను కూడ, ఒక girls hostel, ప్రత్యేకంగా backward classes girls కు గాని, లేక cosmo-polition hostels గాని పెట్టినట్లయితే ఆ hostels లో ఆడపిల్లలను పంపించ గలుగుతారు. కనుక మనము ఏదైతే budget లో డబ్బు చూపింతామో ఆ డబ్బుతో ప్రతి తాలూకా centre లో తప్పనిసరిగా ఒక girls hostel ను provide చేయాలని కోరుతున్నాను. ఈ విషయం గురించి మినిస్టరుగారు తమ సమాధానం చెప్పాలని కోరుతున్నాను. నేను వరంగల్లుకు పోయినప్పుడు కనకరత్నమ్మగారు అక్కడ నడుపుతున్నటువంటి ఒక ఆడపిల్లల hostel చూచాను. ప్రభుత్వంకూడ అవిధంగా ప్రతి తాలూకా centre లోను hostels నడపాలి. Private సంస్థలకు ఇవ్వాలని నేను

నడిపినట్లయితే వాటిని సక్రమంగా నడపగలుగుతాము. ఎవరైనా వ్యక్తులు ముందుకు వచ్చినట్లయితే, ఆ విషయం కూడ ఆలోచించి, తగు విధంగా చేయవలెనని నా ఉద్దేశ్యము.

అదేవిధంగా మన గ్రామాలలో Social Welfare Board ఉన్నది, దానిద్వారా Women's Welfare, Children's Welfare Centres తాలూకాకు ఐదుగురు చొ. పెట్టి గ్రామాల లెవెల్‌లో, జిల్లా లెవెల్‌లో కమిటీలు వేశారు. 5 సెంటర్లకు ఒక C. P. O. ను ఏర్పాటు చేశాము. ఆ సెంటర్లు ఏమిచేస్తున్నవి ? మా కొలనుపాకలో దాదాపు 3, 4 సంవత్సరాల నుంచి Women's Welfare వారు పాఠశాలలు నడుపుతున్నారు. Women's Welfare అని ఉన్నదిగాని వారు స్త్రీలకు చేసేపని ఏమీ లేదు. ఆ బోర్డుకు యిచ్చే డబ్బు దండుగ. గ్రామాలలో one teacher primary schools ఉన్నవి. దానికంటె ఎక్కువపని జరుగుటలేదు. చుట్టుప్రక్కల 10 గ్రామాలలో తిరిగి social education యివ్వాలని సేవికలకు సూచనలు ఉన్నవి. వారు ఎక్కడ తిరుగుతున్నారో అర్థముకాదు. నా నియోజకవర్గములో చూస్తే యీ పని జరుగుటలేదు. గత బడ్జెటు సెషన్ సందర్భంలోకూడ చెప్పాను. C. P. O. కు ఒక జీప్, రు. 250 లు జీతంయిచ్చి 5 సెంటర్లు తిరగాలన్నారు. ఇది అనవసరమైన ఖర్చు. మా తాలూకాలో యిది నడవటంలేదని రద్దుచేయటం జరిగింది. దీనికి అయ్యేఖర్చుతో గ్రామాలలో కో-ఆపరేటివ్ సొసైటీస్ పెట్టి స్త్రీలకు ఆవిధంగా సహాయంచేస్తే లాభం కలుగుతుంది. Block level లో ఒక Social Education Officer ఉన్నది. ఆయనద్వారా social education నడిపించవచ్చును. ఆ Social Education Officer అనవసరమని నిన్న Planning Demand లో కూడ చెప్పటం జరిగింది. కాని వారిని అట్లాగే ఉంచుతున్నారుకాబట్టి వారిద్వారా social education ఎంతవరకు జరుగుతుందో ఏర్పాటుచేయాలి. ఈ Women Welfare Centres అనవసరమని, తీసేసినవాటిని ప్రైవేటుసంస్థలకు యివ్వాలని ఆలోచిస్తున్నట్లు చదివాను. అవి ఎవరికీ యివ్వకూడదని నా ఉద్దేశం. అవి తీసేసి దానిలో పనిచేస్తున్న సేవికలను కొన్ని బ్లాక్స్ (Blocks) లో టీచర్లుగా తీసుకొంటున్నారు. మిగతావారిని కూడ యితర డిపార్టుమెంట్లలో జమచేయాలి. ఒక సంవత్సరం వారు ట్రైనింగ్ పొందారుకాబట్టి తీసివేయకూడదు. Qualifications లేవని చూడకూడదు. Blocks లో తీసుకోవాలి. ఈ సెంటర్లు అనవసరం. నిర్బంధ ప్రాథమికవిద్య పెట్టబోతున్నాము. One Teacher Schools ప్రతిగ్రామములో వస్తాయి. ఆ సెంటర్లుకన్నతే women's welfare centres నడుపుతున్నారు,



4, 5 సం. మొదలు 10 సం. ల పిల్లలవరకు చదువు చెబుతున్నారు. గత 3 సంవత్సరాల అనుభవంబట్టి చెబుతున్నాను. ఈ బోర్డు ఎత్తివేసి ఆ డబ్బును ఇతర కో-ఆపరేటివ్ సొసైటీసకు ఇవ్వాలని నా అభిప్రాయము.

హరిజన హాస్టల్సుగురించి ఉన్నది. ఇప్పుడు వారికి రు. 10 ల చొప్పున యిస్తామంటున్నారు. బజారులో ఆహారపదార్థాల ధరలు ఎక్కువైనవి. రు. 20 లతో ఏవిధంగా వారికి అన్నం పెట్టగలరో ఆలోచించాలి. అంత తక్కువ డబ్బుతో హాస్టల్సును maintain చేయలేక పోతున్నారు. ఉదాహరణకు యిక్కడ కాస్మాపాలిటన్ హాస్టల్ గురించి చెబుతాను. వారికి రు. 15 లు చొప్పున యిస్తారు. 75 మంది పిల్లలు ఉండాలంటున్నారు. అందరినీ maintain చేయలేక 30, 64, మందిని పెట్టుకొంటున్నారు. ఇక్కడ హైదరాబాదులో ఉన్న హాస్టల్సులో కాలేజీలలో చదువుకునేందుకు ప్రశాంతంగా ఉండాలి, తిండి ఉండాలి. వారికి అన్నిసౌకర్యాలు కల్పించాలి. అక్కడ ఒక్క tap ఉన్నది, సరిగా పనిచేయదు. అందరూ ఆ tap వద్దనే ముఖాలు కడుక్కొని టైముకు కాలేజీలకు వెళ్ళాలంటే చాల యిబ్బంది పడుతున్నారు. వారికి అన్ని వసతులు సరిగా ఉండాలి.

హరిజనులకు ఇండ్లస్థలాలు యిచ్చేవిషయం ఉన్నది. ఇది చాల ముఖ్యమైనది. 1953, 54, నుంచి యిచ్చిన దరఖాస్తులు యింతవరకు పరిష్కారము కాలేదు. గౌ. సభ్యులు యిచ్చిన cut-motions లో ఎక్కువ యీ ఇండ్లస్థలాలగురించియే ఉన్నవి. ఇంతవరకు రెండు ప్రణాళికలు పూర్తి అయినవి గాని యీ సమస్యనుమాత్రం పరిష్కారం చేయలేదు. కొన్ని గ్రామాలలో యీ సమస్య పరిష్కారం చేసేందుకు కలెక్టరు ప్రయత్నించినప్పటికి రెవిన్యూ మినిష్టరుగారు జోక్యం కలిగించుకొని అభ్యంతరపరుస్తున్న ఉదాహరణ చెబుతాను. సూర్యాపేట తాలూకాలో నాగారం అనే గ్రామం ఉన్నది. అక్కడ కలెక్టరు ఇళ్ళస్థలం హరిజనులకు యివ్వాలని ఏర్పాటు చేశారు. కాని అక్కడ ఆటంకపరిచింది కాంగ్రెసు నాయకులే. కాంగ్రెసు పార్టీలో ఉంటేనే భూమి యిస్తామని బెదిరించారు. మంత్రిగారు ఊరిలోకిపోయి వారికి భూమి ఏర్పాటు చేయటానికి వీలులేదని stay order యిచ్చాడు. ఆయన అన్నది యిది; "మీకు పెరళ్ళు ఉన్నవి కదా, అక్కడ ఇళ్ళు కట్టుకోండి" అని చెప్పాడు. పెరళ్ళలో ఇళ్ళు కట్టుకోమని చెప్పడం యీ మినిష్టరుగారికి ఎంతవరకు సబబో ఆలోచించాలి. అక్కడ మా లక్ష్మణాచారికూడ ఉన్నాడు. ఈనాడు యిక్కడ రామారావు ఉపన్యాసంయిస్తూ వారికి కమ్యూనిస్టులు ఏమి చేశారు, తుపాకులు యిచ్చారని చెప్పాడు. మేము ఏమిచేసినది హరిజనులకు తెలుసు. లా

భూములకు కబ్జాలు యిప్పించింది మేము. ఈనాడు పట్టాలు యివ్వమంటే క్రిందమీద చూస్తున్నారు. 10 సంవత్సరాలు అయినా పరిష్కారం చేయలేదు. ఎవరికి యివ్వాలనే ఆలోచనలో భూసంస్కరణలు కావాలని, దున్నేవారికే భూమి యివ్వాలని చెప్పి కమ్యూనిస్టుపార్టీ ప్రోద్బలంవల్లనే ఆనాడు హైదరాబాదు గవర్నమెంటు చట్టం చేసింది. ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు వచ్చిన తరువాత దానికి నామరూపాలులేకుండ చేసింది. ఇది అడిగే శక్తి కమ్యూనిస్టుపార్టీ వల్లనే కలిగింది. వారికి జాగృతి కలిగించినది కమ్యూనిస్టుపార్టీయే. గాంధిగారు చెప్పిన సూత్రాలు బాగానే ఉన్నవి. వాటిని మన మంత్రివర్గం అన్నివిధాలా అమలు పెట్టునట్లు హరిజన సభ్యులు ప్రయత్నం చేయాలి. ఇళ్ళస్థలాలు, లావనీ భూములకు పట్టాలు యిప్పించటం వచ్చే ఎన్నికలవరకైనా యీ సమస్యలు పరిష్కారం అయ్యేటట్లు అందరూ ప్రభుత్వంమీద వత్తిడి తెచ్చి చేయించాలని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీమతి రుక్మిణీదేవి (హిందూపూర్ - రిజర్వుడ్): అధ్యక్షా, సంఘ సంక్షేమ మంత్రిగారు ప్రవేశపెట్టిన యీపద్దును బలపరుస్తూ తమద్వారా వారికి కొన్నిసూచనలు చేస్తున్నాను. ఇప్పటికి రెండు పంచవర్ష ప్రణాళికలు పూర్తి చేసుకొన్నాము. రెండవ ప్రణాళికకు వీడుకోలొసగి మూడవ ప్రణాళికలో కాలు పెట్టబోతున్నాము. ఈ సందర్భములో యిప్పటివరకు జరిగిన అభివృద్ధిని ఒకసారి సమీక్షించుకొనుట మంచిది. ఈ రెండు ప్రణాళికల కాలములో కొంతవరకు అభివృద్ధి జరిగినది; మార్పు వచ్చినది. ఉద్యోగస్థులసంఖ్య రెట్టింపు పెరిగినది. కాని యీసంఖ్యలో హరిజన ఉద్యోగస్థులసంఖ్య ఎంతమాత్రం పెరిగినది? ఎంతమంది హరిజనులకు క్రొత్తగా ఉద్యోగములు దొరికినవి?—అని చూస్తే చాలా తక్కువయని చెప్పకతప్పదు. ఎన్నోవిధముల ఆర్థికంగానయితే నేమి, సాంఘికంగానయితే నేమి, వెనుకబడియున్న హరిజనులు తమ బిడ్డలను విద్యావంతులుగా చేయుటకు అష్టకష్టములు పడుచున్నారు. అన్నివిధముల అర్హతలుకలిగి పట్టభద్రులైన యువకులు ఎందరో నిరుద్యోగులుగా యున్నారు. ఆర్థికంగా యిబ్బందులపాలై నిరాశా పూరితులగుచున్నారు ఈ పట్టభద్రులైన యువకులు. ఇటువంటివారికి ప్రభుత్వము ఏమి రక్షణ కల్పించినదనే విషయం చూచుట మంచిది. ఆవిధముగా చూస్తే ప్రభుత్వం కల్పించిన రక్షణ చాలదని. అది చాల తక్కువయని చెప్పక తప్పదు. సెంట్రల్ గవర్నమెంటులో అన్ని cadres లో కూడ హరిజనులకు రావలసిన percentage ప్రకారం ఉద్యోగాలు లభిస్తున్నాయి గాని మన ప్రభుత్వంలోమాత్రం యీ percentage ప్రకారం అన్ని cadres లో ఉద్యోగాలు లభించుటలేదనే సంగతి అందరికీ తెలి



సిన సత్యము. ఈ విషయంగురించి మన ప్రభుత్వంకూడ సెంట్రల్ గవర్నమెంటు అనుసరించిన పద్ధతి ననుసరించి మన ప్రభుత్వములోని అన్ని cadres లో హరిజనులకు రావలసిన percentage ప్రకారం ఉద్యోగస్థులను నియమించినయెడల నిరుద్యోగసమస్య కొంతవరకు తీర్పవచ్చును. కాబట్టి మన ప్రభుత్వం విద్యావంతులై నిరుద్యోగులుగా ఉన్న హరిజనుల లెక్కలను తీయించి ప్రభుత్వములోని అన్ని cadres లో వారికి యీ పర్సెంటేజి ప్రకారం ఉద్యోగములు యిప్పించి న్యాయము చేకూర్పవలయునని కోరుతున్నాను. సంఘములో జరిగే exploitation, మోసము మొదలగు అన్యాయములు, సంఘ దురాచారములు మొదలగునవి నివారించి, సంఘములో అతడు ఒక గౌరవవ్యక్తిగా రాణించవలెనన్న విద్య ఎంతో అవసరము. సవర్ణులతోపాటు హరిజనులు విద్యావంతులైననాడే సంఘములో హెచ్చుతగ్గులు నశించి సమానత్వము ఏర్పడగలదు. మనదేశములో అక్షరాస్యులు తక్కువ. క్రొత్తసెన్సస్ ప్రకారం మనరాష్ట్రంలో 20%కు పైగా అక్షరాస్యులు ఉన్నారని తెలియుచున్నది. దానిలో హరిజనులు చాలతక్కువ అని చెప్పకతప్పదు. వారి విద్యాభివృద్ధికి ఎక్కువ కృషి సలపవలసిన అవసరం ఎంతైనా కలదు. అభ్యసించే హరిజన విద్యార్థులకు ప్రభుత్వం బోర్డింగ్ గ్రాంట్స్, స్కాలర్ షిప్స్ ఇస్తున్నది. క్రమక్రమంగా హరిజన విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ, బోర్డింగ్ గ్రాంట్స్, స్కాలర్ షిప్స్ పెరగటంలేదు. పెరుగుతున్న ఈ హరిజన విద్యార్థుల సంఖ్యను అనుసరించి, ఈ బోర్డింగ్ గ్రాంట్స్, స్కాలర్ షిప్స్ పెంచటం అవసరము. ఈ స్కాలర్ షిప్స్ ఇచ్చే విధానంలో సెంట్రల్ గవర్నమెంట్ ఏజ్ లిమిట్, ఇన్‌కమ్ ఆఫ్ పేరెంట్స్ లిమిట్ మినహాయించి స్కాలర్ షిప్స్ ఇస్తున్నది. అదేవిధంగా మన ప్రభుత్వముకూడ వయోపరిమితి, తల్లిదండ్రుల ఆదాయ పరిమితి చూడకుండా, స్కాలర్ షిప్స్, బోర్డింగ్ గ్రాంట్స్ ఇచ్చి వారి విద్యాభివృద్ధికి హెచ్చు కృషి సల్పవలసిందిగా కోరుతున్నాను. హాస్టల్స్‌కు ఇచ్చే బోర్డింగ్ గ్రాంట్స్ దాదాపు 12 సంవత్సరాల నుండి ఒకేవిధముగా ఉంటున్నవి. ప్రస్తుత కాలంలో నిత్యజీవిత అవసరవస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయినవి. కాని హాస్టల్స్‌కు ఇచ్చే గ్రాంట్స్, విద్యార్థులకు యిచ్చే 15 రు. మాత్రము గొర్రెకు బెత్తెడు తోకవలె ఎదుగూబొదుగూ లేకుండా వున్నవి. ఆహారవస్తువుల ధరలు రెట్టింపు పెరిగిపోయినవి. అన్ని వస్తువుల ధరలు రెట్టింపు పెరిగినవి. కాబట్టి నేను విద్యార్థులకు ఇచ్చే బోర్డింగ్ గ్రాంట్స్ 15 రు.లకు రెట్టింపు పెంచడం చాల అవసరమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. బోర్డింగ్ గ్రాంట్స్ ఇచ్చే పద్ధతిలో వెనకబడిన ప్రాంతం, అభివృద్ధిచెందిన ప్రాంతములమధ్య విచక్షణ చూపటంలేదు. అభివృద్ధి పొందిన జిల్లాలకు, వెనుకబడిన జిల్లాలకంటె బోర్డింగ్ గ్రాంట్స్ ఎక్కువగా పోతున్నవి.

*Loss due by Praga Tools Corporation Ltd.,*

786—

*909 Q.—*Sri Vavilala Gopalakrishnayya (Sattenapalli)* : Will hon. the Chief Minister be pleased to state :

(a) whether it is a fact that the Government waived a sum of Rs. 5.28 lakhs due by the Praga Tools Corporation Limited as interest on the loan of Rs. 17.25 lakhs and ;

(b) if so, why ?

*Sri D. Sanjivayya :*

(a) Yes, the Government had foregone Rs. 5,28,769-87 np. being interest due upto 31-3-1959 from the company.

(b) This is one of the conditions for the participation by the Government of India in the share capital of the company.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అంత నష్టానికయితే కేంద్ర ప్రభుత్వముకు ఇవ్వవలసిన అవసరం ఏమి వచ్చినది ?

శ్రీ డి. సంజీవయ్య : కేంద్ర ప్రభుత్వముయొక్క పార్టిసిపేషను కావలసి వచ్చింది. ఎందుకంటే యీ కంపెనీ నడిపించడానికి అప్పుడు 80 లక్షలు లాస్ ఉన్నది. దానిని ఇంప్రూవ్ చేయడానికి ఎక్కువ కేపిటల్ కావలసి వచ్చింది. వారు కొన్ని కండిషనులు పెట్టారు. అవి ఒప్పుకుని వారి పార్టిసిపేషను సంపాదించుకుని, కంపెనీ బాగా నడవడం తటస్థించింది.

*Cement Industry at Vadapalli, Nalgonda District*

787—

*1049 Q.—*Sri B. Dharmabhiksham [Put by Smt. A. Kamala Devi (Alair)]* : Will hon. the Chief Minister be pleased to state :

(a) whether any investigations have been made to explore the possibilities of starting Cement Industry at Vadapalli of Nalgonda district ;

(b) if so, whether the particulars will be placed on the Table of the House ; and

(c) whether the said industry will be included in the Second Five-Year Plan ?



*Sri D. Sanjivayya :*

(a) Vadapalli area was surveyed by the Geological Dept. in 1933-38. Raw materials are found to be in abundance and quality suitable for cement manufacture.

(b) A short note on geology and the extent of lime stone and clay occurrences in the surroundings of Vadapalli is placed on the Table of the House.

(c) The proposal for starting a cement factory at Vadapalli was not included in the Second Five Year Plan, but Zilla Parishad, Nalgonda, propose to start a cement factory at Vadapalli during Third Five Year Plan, under Co-operative sector.

A SHORT NOTE ON GEOLOGY AND THE EXTENT OF LIMESTONE AND CLAY OCCURRENCES IN THE SURROUNDINGS OF VADAPALLI OF NALGONDA DISTRICT, PLACED ON THE TABLE OF THE HOUSE

Geological Survey of the Wadapally surroundings was undertaken between 1933-38 by the former Hyderabad Geological Survey Department and their reports on this area are found in J. H. G. S. Volume III Part 2 (Pages 109 to 113) and Volume V Part 1 (Pages 162-181) stocked by the Department of Mines and Geology as well as by the Geological Survey of India (Andhra Circle), Hyderabad.

In view of the abundant availability of raw material, Shabad Stone and Clay at Wadapalli, two students and a lecturer from Geological Dept., Science College, Osmania University have surveyed Wadapalli area. In their view, the raw materials are in abundance and quality also very suitable for starting Cement Industry. A report from them is awaited.

Wadapalli Village which is 15 miles away from Miryalaguda Samithi Headquarter had plenty of Shabad stone and clay which is rich in calcium carbonate and silica required for the manufacture of cement. Samples of lime stone, shale and clay were sent to the Director, Regional Research Laboratory. Results are given below :

*Sample*-1 : Lime Stone

| | | |
|---|---|---|
| Loss on ignition | .... | 37·5% |
| CaO | .... | 47·5% |

| | | |
|---|---|---|
| $R_2O_3$ | .... | 2·4% |
| $SiO_2$ | .... | 12·1% |
| *Sample-2 :* Shale | | |
| Loss on ignition | .... | 5·8% |
| $SiO_2$ | .... | 57·6% |
| $Al_2O_3$ | .... | 25·3% |
| CaO | .... | 3·3% |
| MgO | .... | Traces. |
| *Sample-3 :* | | |
| *Clay :* | | |
| Loss on ignition | .... | 11·50% |
| Silica | .... | 65·4% |
| $Al_2O_3$ | .... | 16% |
| $Fe_2O_3$ | .... | 3.6% |
| CaO | .... | 1·8% |
| MgO | .... | Traces. |

The stone and clay contain high percentage of calcium carbonate and silica, which are required to manufacture cement.

### *Establishment of Glass Factory*

788—

*1645 Q.—*Sri G. Yallamanda Reddy* [*Put by Sri V. Visweswara Rao* (*Mylavaram*)] *:* Will hon. the Chief Minister be pleased to state:

(a) whether the Government invited Hungarian Experts as advisers for setting up a Glass Factory in the State;

(b) if so, what is the opinion of the experts;

(c) what is the cost of the factory; and

(d) what is the opinion of the Centre in this regard?

*Sri D. Sanjivayya :*

(a) The services of the Hungarian Experts for the preparation of a project report for setting up an integrated project for glass products are being obtained.

(b) (c) & (d) Do not arise.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఇప్పుడు ఏ స్టేజిలో ఉన్నది ?



శ్రీ డి. సంజీవయ్య : వారిని అడిగాము. వారు ఇంకా రాలేదు. వారు వచ్చిన తరువాత అన్నీ చూపిస్తాము. అదీకాకుండా ఇక్కడ టాక్ గ్లాస్ ఫ్యాక్టరీ అని ఒకటుంది. అది క్లోజ్ చేశారు. దానిని కూడ పరిశీలించమని చెబుతాము. వారు ఇక్కడకు వచ్చినప్పుడు అన్నీ దృష్టిలో పెట్టుకొని వారి అభిప్రాయాలు తీసుకుని టాక్ గ్లాస్ ఫ్యాక్టరీని రీ ఓపెన్ చేసేవిషయం ఇంకా కొత్తవి ఏర్పాటు చేసే విషయం ఆలోచిస్తాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఇప్పుడున్న దానిని రీ ఓపెన్ చేయడానికి ఏమయినా వీలుందా ?

శ్రీ డి. సంజీవయ్య : అది కోర్టులో ఉన్నది. కోర్టులో పరిష్కారం కాగానే దానిని రీ-ఓపెన్ చేయాలనే ఉద్దేశం.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : ఏయే ప్రాంతాలు చూపించాలనే ఉద్దేశమో చెబుతారా ?

శ్రీ డి. సంజీవయ్య : రౌండ్ ఎబౌట్ ది సిటీ ఆఫ్ హైదరాబాదు రా మెటీరియల్స్ చాలా ఉన్నవని తెలుస్తున్నది. ఎక్కడెక్కడ యీ గ్లాస్ మాన్యుఫాక్చరుకు కావలసిన రా మెటీరియల్ ఉన్నదో ఆ ప్రాంతాలను చూపించాలని ఉన్నది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : తక్కిన ఏరియాస్ కూడా సర్వే చేయిస్తారా ?

శ్రీ డి. సంజీవయ్య : ఎక్స్‌పర్ట్సును యీ గ్లాస్‌కు సంబంధించి పిలుస్తున్నాము కాబట్టి రాష్ట్రం మొత్తంమీద ఎక్కడెక్కడ వీలుందో అక్కడ చూపించడానికి ప్రయత్నిస్తాము.

### *Collection of Wet Rates under Lakhnavaram Lake*

789—

*701 (1584) Q.—*Sri S. V. K. Prasad* [*Put by Sri K. L. Narasimha Rao* (*Yellandu General*)] *:* Will the hon. Deputy Chief Minister be pleased to state:

(a) the acreage for which Government collected wet rates of Kist for the first and second crops under Lakhnavaram lake, Warangal district during each of the years from 1954-55 to 1959-60; and

(b) the amount spent on project repairs of this